క్లుప్తంగా

ఘనంగా వేమాలమ్మ తల్లి పండగ



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

నర్సీపట్నం: మండలంలో వేములపూడి వేమాలమ్మ తల్లి పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మూడేళ్లకోసారి జరిగే ఈ పండగకు వచ్చిన బంధువులు అమ్మవారిని దర్శించుకునేందుకు బారులుతీరారు. అమ్మవారు శాకంబరి కావడంతో పసుపు, కుంకుమలు సమర్పించి, పూజించారు. అమ్మవారి పండగ సందర్భంగా ఎడ్ల బళ్ల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ ప్రాంతాల నుండి 23 ఎడ్ల బళ్లు తరలి వచ్చాయి. పోటీలను మాజీ ఎమ్మెల్యే బోళెం ముత్యాలపాప భర్త బోళెం వెంకటరమణ ప్రారంభించారు. పోటీలు అద్యంతం అలరించాయి. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.

ఓటు హక్కుపై అవగాహన



ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో అబిద్‌సెంటర్‌లో మానవహారంగా ఏర్పడిన అధికారులు

నర్సీపట్నం: ఆర్డీవో జయరాం ఆధ్వర్యంలో పట్టణంలో ఓటు హక్కుపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. అబిద్ సెంటర్‌లో అధికారులు, విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వచ్చే జనవరి 1 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరు నమోదు చేయించుకోవాలన్నారు. డిసెంబర్ 2,3 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ అన్నాజీ రావు, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, ఎంపీడీవో కార్యాలయ ఏవో రమణబాబు, ఆర్ఐ వెంకటలక్ష్మి, బీఎల్వోలు పాల్గొన్నారు.

రావికమతం: ఓటు విలువ తెలియజేస్తూ స్థానిక నాలుగు రోడ్ల కూడలిలో వీఆర్వోలు, సిబ్బంది మంగళవారం ర్యాలీ, మానవహారం నిర్వహించారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తహసీల్దార్ మహేశ్వరరావు తెలిపారు. గ్రామాలలో ఇంటింటికీ బీఎల్వోలు వెళ్లి ఓటరు నమోదుపై అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు సతీష్, చినబ్బాయి, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మాకవరపాలెం: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఇన్‌చార్జ్ ఎంపీడీవో సీతామహాలక్ష్మి సూచించారు. మండలంలోని జి.కోడూరులో కేంద్ర పథకాలపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్య, వైద్యం, వ్యవసాయం, ఉపాధి పథకాలతోపాటు ఇతర శాఖల పరిధిలో జరుగుతున్న కేంద్ర పథకాలు, రాయితీలను ప్రజలకు వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మంజూరు చేసిన హెల్త్ కార్డులను పంపిణీ చేశారు. వైద్యాధికారి సీతారామలక్ష్మి, ఏవో చిరంజీవి, ఏపీవో వరలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డేటి వెంకటరమణ, వెలగా రమణ, జగన్నాథరావు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలకు స్పందన

రావికమతం: కవగుంట గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం, కొత్తకోటలోని అంబేడ్కర్ కాలనీలో ధర్మవరం జోష్ మిషన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరాలను నిర్వహించారు. కవగుంటలో రావికమతం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ దుర్గాప్రసాద్ 64 మందికి వైద్య పరీక్షలు చేసి, మందులు అందించారు. కొత్తకోటలో జరిగిన శిబిరంలో జోష్ మిషన్ ఆస్పత్రి వైద్యురాలు భవాని, సిబ్బంది పాల్గొని వంద మందికి పైగా రోగులకు వైద్య సేవలు అందించారు.

నిత్యావసరాల పంపిణీలో అలసత్వం వద్దు

నాతవరం: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా నిత్యావసర సరకులు పంపిణీ చేయాలని సివిల్ సప్లై డీటీ ఒ.చంద్రలేఖ అన్నారు. మండలంలోని డి.యర్రవరం పౌర సరఫరాల గిడ్డంగిలో మంగళవారం రేషన్ డీలర్లు, రేషన్ వాహనదారుల సమావేశంలో మాట్లాడారు. నిత్యావసర సరకుల పంపిణీలో అలసత్వం లేకుండా, అంకిత భావంతో పని చేయాలన్నారు. నెట్ సిగ్నల్ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. చిన్న పాటి సమస్యలు క్షేత్ర స్థాయిలో ఎదురైనా డీలర్లు, వాహనదారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గొడౌన్ ఇన్‌చార్జి సుధాకర్, డీలర్ల సంఘం అధ్యక్షుడు త్రిమూర్తులు, కార్యదర్శి రాజేష్ పాల్గొన్నారు.



ఈమె పేరు విత్తనాల బేబి. దేవరాపల్లి మండలం కాశీపురం భర్త త్రినాథరావు, కుమార్తె మానసతో నివసిస్తున్నారు. భర్త ఆటో డ్రైవర్. అరకొరగా వచ్చే ఆ ఆదాయంతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. ఆర్థిక పరిస్థితి బాగాలేక కూతురు చదువు 9వ తరగతిలోనే ఆపేద్దామనుకున్నారు. జగనన్న ప్రభుత్వంలో అమ్మ ఒడి కింద డబ్బులు రావడంతో కూతురు మానస పదోతరగతి పాసై, ప్రస్తుతం దేవరాపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఇప్పటి వరకు వీరికి రూ.15 వేలు చొప్పున అమ్మ ఒడి పథకం నాలుగు విడతల్లో రూ.60 వేలు లబ్ధి చేకూరింది. పాప చదువుకు ఆర్థిక భారం లేకపోవడంతో ఇటీవలే చిన్న టిఫిన్ సెంటర్ ప్రారంభించి, కుటుంబానికి ఆసరాగా ఉంటున్నట్లు బేబి ఆనందం వ్యక్తం చేశారు. సీఎం జగన్ దయవలనే తన కూతుర్ని ఇంటర్ చదివించుకోగలిగామని, సీఎం జగన్‌కు తమ కుటుంబం జీవితాంతం రుణపడి ఉంటుందని కృతజ్ఞతలు తెలిపారు.





నా పేరు వెలుసూరి పుష్పలత. మాది దేవరాపల్లిలోని అంబేడ్కర్ కాలనీ. భర్త అప్పారావు చర్మకార వృత్తి చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. మేమిద్దరం పెద్దగా చదువుకోలేదు. కనీసం మా బిడ్డలనైనా చదివించుకోవాలని మా తాపత్రయం. అందుకే ఇద్దరు కుమారుల్ని ఓ ప్రైవేట్ స్కూల్లో చేర్పించాం. ఫీజులు ఏటా పెరిగిపోతుండటంతో పిల్లల చదువులు భారంగా మారాయి. మాకు వచ్చే అరకొర ఆదాయం కుటుంబ పోషణకే సరిపోతోంది. చాలాసార్లు ఫీజుల కోసం అప్పులు చేయాల్సి వచ్చింది. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చాక అమ్మ ఒడి ద్వారా మా చిన్న కుమారుడు దిలీప్‌రాజ్ పేరి ఏటా రూ.15 వేలు మా బ్యాంకు ఖాతాలో వేస్తున్నారు. ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నా అమ్మ ఒడి వర్తింప చేయడంతో చాలా వరకు ఆర్థిక ఇబ్బందులు తొలగాయి. ఇపుడు ఒక బిడ్డ చదువు కోసం డబ్బులు చూసుకుంటే సరిపోతుంది. సీఎం జగన్ మేలు మర్చిపోలేం. మళ్లీ మళ్లీ ఆయనే సీఎం కావాలి.

చదువుల ఝురి జగనన్న అమ్మ ఒడి

పేదలకు పిల్లల చదువు భారం కారాదు. ఆర్థిక పరిస్థితి సహకరించట్లేదన్న కారణంతో ఏ పేద విద్యార్థి చదువూ.. మధ్యలో ఆగిపోరాదు. అందుకే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నవ రత్నాల్లో అమ్మ ఒడి పథకాన్ని చేర్చారు. ఏటా విద్యార్థి తల్లి ఖాతాలో రూ.15 వేలు చొప్పున నిధులు జమ చేస్తున్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదివించుకునే వారికి కూడా అమ్మఒడి వర్తింపజేసి, పిల్లల చదువుల భారాన్ని తగ్గించారు.

పేదింటి చదువులకు ప్రభుత్వ భరోసా

ఏటా తల్లిదండ్రుల ఖాతాలో రూ.15 వేలు జమ

మండలంలో నాలుగేళ్లలో రూ.29.29 కోట్ల లబ్ధి

మండలంలో అమ్మఒడి లబ్ధిదారులు

సంవత్సరం	లబ్ధిదారులు	నిధుల జమ
2020	5226	రూ.7.84 కోట్లు
2021	4997	రూ.7.50 కోట్లు
2022	4875	రూ.7.31 కోట్లు
2023	4428	రూ.6.64 కోట్లు

దేవరాపల్లి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. ప్రభుత్వ స్కూళ్లను మనబడి నాడు–నేడు పథకంలో కార్పొరేట్ స్కూళ్లను మించిన స్థాయిలో తీర్చిదిద్దింది. దీంతోపాటు పిల్లల చదువుపట్ల తల్లిదండ్రులు దృష్టి సారించేలా నవరత్నాల్లో అమ్మఒడి పథకానికి శ్రీకారం చుట్టింది. పిల్లల చదువుల భారాన్ని తగ్గించి, తల్లిదండ్రులకు భరోసానిచ్చింది. గత నాలుగేళ్లలో మండలంలోని అర్హులైన పిల్లల తల్లిదండ్రుల ఖాతాల్లో రూ.29.29 కోట్ల మేర నిధులు జమ చేసింది. గత ప్రభుత్వాలు సర్కారీ విద్యకు తూట్లు పొడిస్తే.. సీఎం జగన్ ప్రభుత్వం సర్కారీ విద్యను సక్సెస్ బాట పట్టించింది.



అమ్మఒడి పథకం లబ్ధి పొందిన విద్యార్థుల ఆనందం



నాడు–నేడులో అభివృద్ధి చేసిన తరగతి గదిలో విద్యార్థులు

జగనన్న ఇచ్చిన ధైర్యం



నా భర్త శ్రీను ఎలక్ట్రీషియన్. నేను ఉపాధి కూలీని. మా ఇద్దరు పిల్లలు బాగా చదివి ప్రయోజకులు కావాలన్నది మా ఆశ. పాప సౌజన్య కొమ్మాది గురుకుల పాఠశాలలో ఇంటర్ ఫస్టియర్. బాబు నవీన్ తెనుగుపూడి బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో పదో తరగతి. రోజు కూలీ కుటుంబ పోషణకే చాలీచాలని పరిస్థితి. వీరి చదువులు గవర్నమెంట్ స్కూల్, కాలేజీ అయినా వారి ఇతరత్రా అవసరాలను తీర్చలేని పరిస్థితి. జగనన్న అమ్మఒడి పథకంలో నవీన్‌కు ఏటా రూ.15 వేలు వస్తోంది. దాంతో ఇద్దరు పిల్లల్ని ధైర్యంగా చదివించుకుంటున్నాం. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు.

– ఉల్లి ఈశ్వరమ్మ, దేవరాపల్లి గ్రామం

అవంతిలో వైభవంగా అంబలం పూజ



అంబలం పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు, కుటుంబ సభ్యులు

మాకవరపాలెం: తామరంలోని అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం రాత్రి అయ్యప్ప అంబలం పూజను ఘనంగా నిర్వహించారు. ఈ పూజలో ఎమ్మెల్యే, అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం.శ్రీనివాసరావుతోపాటు కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు చేశారు. పూజలకు ఉమ్మడి విశాఖ జిల్లా పరిధిలోని వివిధ మండలాల నుంచి అయ్యప్ప స్వాములు భారీగా హాజరయ్యారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

నర్సీపట్నం: న్యాయమైన సమస్యల పరిష్కారానికై డిసెంబర్ 3న అనకాపల్లిలో నిర్వహించ తలపెట్టిన సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన సభను విజయవంతం చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం గౌరవ అధ్యక్షులు పూడి వెంకట్రావు పిలుపునిచ్చారు. ఎంఈవో కార్యాలయం వద్ద మంగళవారం ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో పట్నాల సతీష్, దేముళ్ల నాయుడు, రామలక్ష్మి, పద్మ, లోకేష్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగుల సమ్మె నోటీస్

రోలుగుంట: తమ న్యాయ సమ్మతమైన సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే నెల 20 నుంచి సమ్మెలోకి దిగనున్నట్లు కాంట్రాక్టు ఉద్యోగులు ఎంఈవో జానుప్రసాద్, ఎంఈవో–2 జగ్గారావుకి మంగళవారం సమ్మె నోటీసును అందించారు. దీనిలో సమాన పనికి సమాన వేతనం, పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంపు, ఉద్యోగాల క్రమబద్ధీకరణ తదితర డిమాండ్లను పొందుపరిచారు. విద్యాశాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు వేణు, సత్తిబాబు, సతీష్, చిరంజీవి, ఉమ తదితరులు పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్: కార్తీక మాసం, మూడవ మంగళవారం సందర్భంగా సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. కేజేపురం జంక్షన్ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలోని ఉపాలయంలో ఉన్న సుబ్రహ్మణ్య స్వామికి క్షీరాభిషేకం, పంచామృతాలతో అభిషేకాలు, ఆలయ ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపేట రామకోండలరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజా కార్యక్రమలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

తిమిరాం శివాలయంలో డిప్యూటీ సీఎం పూజలు

దేవరాపల్లి: కార్తీకమాసం సందర్భంగా మండలంలోని తిమిరాం ఉమామహేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు దర్శించుకున్నారు. సతీమణి రమణమ్మతో కలిసి ఉమా మహేశ్వరునికి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు, అభిషేకాలు నిర్వహించారు. డిప్యూటీ సీఎం దంపతులకు ఆలయ అర్చకుడు పాకల కామేశ్వరరావు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వేద మంత్రాల నడుమ ఆశీర్వాదం, అనంతరం స్వామి వారి ప్రసాదాలను అందించారు. స్థానిక జెడ్పీటీసీ కర్రి సత్యం దంపతులు, వైఎస్సార్‌సీపీ మండల యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు స్వామి వారిని దర్శించుకున్నారు.



శివాలయంలో పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు దంపతులు

అపూర్వ సమ్మేళనం

నర్సీపట్నం: పదీ.. ఇరవై.. కాదు. ఏకంగా 48 ఏళ్ల స్నేహ బంధం వారిది. ఇన్నేళ్లయినా వారి స్నేహం చెక్కు చెదరలేదు. దాదాపు ఐదు దశాబ్దాల క్రితం హైస్కూల్, కళాశాలలో విద్యను అభ్యసించిన మధుర స్మృతులను నెమరవేసుకున్నారు. 1971–75లో పెదబొడ్డేపల్లి ఆర్సీఎం స్కూల్, 1975–77లో నర్సీపట్నం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో మంగళవారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. విద్యార్థి దశలో అనుభూతుల్ని గుర్తు చేసుకుని ఆనందంగా గడిపారు. అప్పటి గురువులు రమణారావు, హరీంద్రనాథ్, రామకృష్ణరాజు, ఆనందరావులను సన్మానించి, జ్ఞాపికలు అందించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖ కవితా రచయిత ఆదిభట్ల కామేశ్వరశర్మ, సామాజిక మహిళ, అభ్యుదయ వేత్త కత్తి పద్మను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని చెరుకూరి సత్యనారాయణ, సీహెచ్‌వీ సత్యనారాయణ, ఎస్‌పీపీ రాజు, బీవీ రామయ్య, కాళిదాసు, కామేశ్వరి పర్యవేక్షించారు.



గురువులతో పూర్వ విద్యార్థులు

జ్యోతిరావు పూలేకు ఘన నివాళి

నర్సీపట్నం: స్థానిక బీఎస్పీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావుపూలే వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. పూలే చిత్రపటానికి ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ బొట్టా నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో గంగాధర్, పేరయ్య, అచ్చుబాబు, జగదీష్, నవీన్ పాల్గొన్నారు. – పెదబొడ్డేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జ్యోతిరావుపూలే చిత్రపటానికి హెచ్ఎం లక్ష్మీబాయి పూలమాల వేసి నివాళులర్పించారు. మహిళలను ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన ఏకైక మహనీయుడు పూలే అని కొనియాడారు. కార్యక్రమంలో విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎం.అప్పలరాజు, ఉపాధ్యాయులు ప్రసాద్, పి.అప్పారావు, ఎ.అప్పారావు రాజేశ్వరరావు, ఆదినారాయణ, ఆర్.ప్రసాద్, చలపతి, ప్రభాకర్, మారయ్య, బుల్లబ్బాయి, బాబీ, విద్యార్థులు పాల్గొన్నారు.



పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బిఎస్పీ నియోజకవర్గ కన్వీనర్ బొట్టా నాగరాజు

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ

మాడుగుల రూరల్: జన జాతీయ గౌరవ్ దివస్, వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాలు మంగళవారం తాటిపర్తి, శంకరం గ్రామాల్లో నిర్వహించారు. ఎంపీడీవో పీఎస్ఎల్ మీనాకుమారి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై సమీక్ష జరిపారు. జల్ జీవన్ మిషన్ తదితర పథకాలపై ప్రజలకు వివరించారు. ఆయుష్మాన్ భారత్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. రైతులకు కిసాన్ డ్రోన్ ద్వారా పురుగు మందుల పిచికారీపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు అల్లంగి వెంకట గౌరీదేవి, శోలం రమేష్, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, మాజీ సర్పంచ్ అల్లంగి సంజీవ్, మండల వ్యవసాయాధికారి ఎం.వాసుదేవరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో వరహాలబాబు, వెలుగు, ఐసీడీఎస్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

తురకలపూడికి ఆరు తాగునీటి బోర్లు

బుచ్చెయ్యపేట: మండలంలోని తురకలపూడి గ్రామానికి ఆరు తాగునీటి బోర్లు మంజూరయ్యాయి. ఇటీవల ప్రభుత్వ విప్ ధర్మశ్రీ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో మంచినీటి ఎద్దడిపై గ్రామస్తులు కోరారు. ధర్మశ్రీ స్పందించి బోర్లు మంజూరు చేశారు. మంగళవారం కోఆపరేటివ్ అధ్యక్షుడు బుదిరెడ్డి నాగభూషణం, సర్పంచ్ గోవింద, ఉప సర్పంచ్ గంట్ల అప్పలనాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు బోరు పనులను ప్రారంభించారు.

సీఎం జగన్‌తోనే సంక్షేమం, అభివృద్ధి

గొలుగొండ: గుండిపాల గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యన్నారాయణలు మాట్లాడారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చిన జగన్‌మోహన్‌రెడ్డినే ప్రజలు మళ్లీ సీఎంగా కోరుకుంటున్నారని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుర్ల బాబ్జి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు లోచల సుజాత, మండల సచివాలయాల కన్వీనర్లు, సంఘం అధ్యక్షులు పాణీ శాంతారాం, సర్పంచ్ జాగురాము పాల్గొన్నారు.

నాతవరం: రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికీ అందాలంటే మళ్లీ సీఎంగా జగన్‌ను గెలవాలని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండలంలో గుమ్మడిగొండ సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించి సీఎం జగన్, ఎమ్మెల్యే గణేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. స్థానికంగా జరిగిన అభివృద్ధి, ప్రజలకు అందిన సంక్షేమ లబ్ధిని గణాంకాలతో సహా వివరించారు. సచివాలయ పరిధిలో రూ.32.41 కోట్లతో వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలయ్యాయన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు కాపారపు అప్పలనర్స కాపు కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ శిరుసుపల్లి నర్సింగరావు, పార్టీ మండల అధ్యక్షుడు లగుడు నాగేశ్వరరావు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ శెట్టి నూకరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బవరపు వెంకునాయుడు, పంచాయతీ విస్తరణాధికారి ఎస్‌వీఎస్ మూర్తి, సర్పంచ్‌లు పంచాడ పాప, కాళ్ల సర్వస్వతి, మిరపల వెంకటరమణ, జీవీ రెడ్డి, సోమన్నదొర, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్, రజాక్, ఎంపీటీసీ సభ్యులు సుర్ల పాప, తమరాన సత్యనారాయణ, పోలుపర్తి వెంకటరమణ, తమరాన లోవకృష్ణ, అప్పలరాజు పాల్గొన్నారు.

రోలుగుంట: నాలుగున్నరేళ్లలో బల్లిపాలెం అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందని వైఎస్సార్‌సీపీ మండల శాఖ అధ్యక్షుడు గొర్లె వెంకటరామన్, ఈవోపీఆర్డీ ఎ.నూకరాజు తెలిపారు. గ్రామ పరిధిలో సంక్షేమ, అభివృద్ధి గణాంకాలతో ముద్రించిన ఫ్లెక్సీని సచివాలయం వద్ద సర్పంచ్ బల్లి మాయిడి అప్పలనర్సతో కలసి ఆవిష్కరించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో గ్రామానికి దక్కిన నిధుల వివరాలను చదివి వినిపించారు. మాజీ సర్పంచ్ మామిడి అప్పలనాయుడు, రాము పాల్గొన్నారు.

మాకవరపాలెం: అన్నివర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల సత్యనారాయణ అన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని మంగళవారం సాయంత్రం పాపయ్యపాలెంలో నిర్వహించారు. సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించి, సంక్షేమ, అభివృద్ధి పనుల వివరాలతో కూడిన ఫ్లెక్సీని ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు గోవిందరావు, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పెట్ల భద్రాచలం, నాయకులు పైల సత్తిబాబు, రుత్తల రాజబాబు, యర్రా లోవ, ఐతంశెట్టి శ్రీను పాల్గొన్నారు.

చీడికాడ: ప్రతి నిరుపేద కుటుంబం ఆర్థికంగా ఎదగాలన్న లక్ష్యంతో సీఎం జగన్ పాలన సాగుతోందని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. మండలంలోని దిబ్బపాలెం సచివాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు అధ్యక్షతన మంగళవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జెడ్పీటీసీ లాలం శారదాజానకిరాం సచివాలయాల కన్వీనర్ ఈర్లె చైతన్య, డి.సురవరం పీఏసీఎస్ అధ్యక్షుడు నందారపు రమణబాబు ప్రసంగించారు. సర్పంచ్ కోన అర్జున, ఉపసర్పంచ్ దారపు గంగునాయుడు, కె.జగన్, మండల యూత్ అధ్యక్షుడు గొల్లవిల్లి స్వామినాయుడు, కురచా నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గుండిపాల కార్యక్రమంలో బ్రోచర్ విడుదల చేస్తున్న ప్రజాప్రతినిధులు, నాయకులు

కె.కోటపాడు: రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు సీఎం జగన్ పాలనలో బాగా మెరుగయ్యాయని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. మండలంలోని అర్లి గ్రామంలో మంగళవారం ఏపీకి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద సీఎం జగన్ పాలనలో సంక్షేమం, అభివృద్ధికి మంజూరైన నిధుల వివరాలతో ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఎంపీడీవో ప్రసాద్, సర్పంచ్ బోళెం సందీప్, మాజీ సర్పంచ్ బోళెం కృష్ణారావు, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, జేసీఎస్ మండల కన్వీనర్ వై.రాజేష్ పాల్గొన్నారు.

దేవరాపల్లి: నవరత్న సంక్షేమ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగన్‌మోహన్‌రెడ్డినే రాష్ట్రానికి మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కిలపర్తి భాస్కరరావు అన్నారు. బోయిలకింతాడలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ బూరె బాబూరావు అధ్యక్షతన నిర్వహించారు. సచివాలయ పరిధిలో అందించిన సంక్షేమ, అభివృద్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. రాత్రికి అక్కడే భోజనం అనంతరం పల్లె నిద్ర చేశారు. పార్టీ యువజన అధ్యక్షుడు కర్రి సూరినాయుడు, జేసీఎస్ మండల కన్వీనర్ కె.వి.రమణ, వైస్ ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, ఉద్రూకుల అప్పారావు, కొరుపోలు శ్రీను, అన్నం రామునాయుడు, రుత్తల రాంబాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు దండే జాన్ విక్టర్, అన్నం సాంబమూర్తి, బొబ్బిలి రాము, కోన శ్రీను, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ జి.సంతోషి నళిని, పంచాయతీ సెక్రటరీ జామి అప్పారావు పాల్గొన్నారు.



గుమ్మడిగొండలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి



బోయిలకింతాడలో ఇంటింటికీ బ్రోచర్లను అందిస్తున్న కిలపర్తి భాస్కరరావు, బూరె బాబూరావు

రావికమతం: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అన్ని విధాలా ముందంజలో ఉందని, మరింత అభివృద్ధి కావాలంటే ఆయన్నే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించాలని ఎంపీపీ పైల రాజు కోరారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని చినపాచిల సచివాలయంలో మంగళవారం నిర్వహించారు. ఆయనతో పాటు పార్టీ మండల అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, గ్రామ సొసైటీ త్రీమెన్ కమిటీ చైర్మన్ కొమార ప్రసాద్, మండల ముఖ్య నాయకురాలు మణికుమారి, గుమ్మాళ్లపాడు సర్పంచ్ సన్యాసినాయుడు పాల్గొన్నారు.

మాడుగుల: పార్టీలకు అతీతంగా ప్రతి ఇంటికీ సంక్షేమపథకాలు అందిస్తున్న సీఎం జగన్‌ను మళ్లీ గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ కోరారు. మంగళవారం మండలంలోని జి.అగ్రహారంలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అర్లి మాధవి, సర్పంచ్ నందారపు మంగమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు కోరుకొండ చెల్లంనాయుడు, నందారపు అప్పల సత్యనారాయణ, కాళింగ కళ్యాణరాజు, నందారపు పాణపతి, అర్లి నాయుడు, శేనాపతి దేముళ్లు, కొరసాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.